ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
29 జూన్
2025







# గీతన్నలు పిట్టల్లా రాలిపోతున్న పట్టని వైనం..?

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: గీత కార్మికులు అనాధికాలం నుంచి వస్తున్న ఈ కల్లు గీత వృత్తిని చేసుకుంటూ, ముందుకు సాగుతున్న తరుణంలో చెట్టుపై నుంచి జారిపడి పిట్టల్లా రాలిపోయిన వందలాదిమంది గీత కార్మికుల కుటుంబాలు ఒకవైపు, మరోవైపు తాటి చెట్టు పై నుండి పడి ప్రాణాలతో బయటపడినప్పటికిని, కాళ్లు, చేతులు, నడుములు విరిగిపోయి మంచాన పడిపోయి ఉన్నా కార్మికుల గోస ఇంకొకవైపు. చెట్టు పైనుండి పిట్టల్లా రాలిపోయి ప్రాణాలు వదిలిన కార్మికుల, భార్యా, పిల్లలు అనాధలుగా మారుతుంటే, వారి కష్టాన్ని ఎవరికీ చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో, బతుకుజీవుడా అంటూ, జీవనం సాగిస్తున్న తరుణం కొందరిదైతే, ఇక చెట్టుపై నుండి జారిపడి ప్రాణాలతో బయటపడినప్పటికిని కాళ్లు, చేతులు, నడుములు విరిగిపోయి ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవ డానికి డబ్బులు లేని కార్మికులందరో, వారి కుటుంబాల పోషణ చూసుకునే పెద్దదిక్కే, మంచాన పడితే, ఇక వారి కుటుంబాల పరిస్థితి, ఏమిటో అర్థం కాని సంఘటనలు ఎన్నో? ఇలా ఎన్ని కుటుంబాలు చింద్రమైపోతున్నాయో, ఎంతమంది అనాధలుగా మారుతున్నారో అర్థం కాని పరిస్థితి.

## ఎన్ని రోజులు ఇంకా ఈ చావులు..?

**ఎన్ని కుటుంబాలు ఇలా చింద్రమైపోవాలో.., ఎంత మంది పిల్లలు అనాథలుగా మారాల్నో..?**

**అసలు లోపం ఎక్కడ? ప్రభుత్వలదా, గౌడ కులస్తులదా..?**

**గౌడ కులస్తులా ఐక్యత లేకపోవడం, గట్టిగా పోరాటం చేయకపోవడమే శాపమా ?**

**నింగి లోకి గాలిమోటర్లు దూసుకుపోతున్న..,**

**నేల మీదకి గీత కార్మికుకులు రాలిపోతూనే ఉండల్నా?.. పరిష్కారం లేనేలేదా?**

**ఎన్ని కుటుంబాలు ఇలా చింద్రమైపోవాలో.., ఎంత మంది పిల్లలు అనాథలుగా మారాల్నో..?**

### అసలు లోపం ఎక్కడ ప్రభుత్వాలదా, గీత కార్మికులదా..,

ఏ పార్టీ అధికారం లో ఉన్న మిగతా కులాలకు బతికున్నపుడు చెయుతగా చేసుకోడానికి పరికరాలు ఇస్తున్నారు, కానీ గీత కార్మికులకు మాత్రం చెట్టు మీద నుండి పడి చనిపోతే ఇస్తున్నారు. ఆది కూడా అడపా, దడపా గా, ఇక మిగతా వృత్తులవారు సాంకేతికతను జోడించి వారి వారి వృత్తిలో ఉన్నతి కి ఎంతో కొంత ముందడుగు వేస్తున్నట్టుగా కనిపిస్తుంది. కానీ గీత వృత్తిలో బిన్నంగా జరగడం చెట్టు పై ప్రాణాలు వదలడం చాలా సాధారణమైపోంది, ఇక్కడ లోపం ఎవరిది?, ప్రభుత్వలాదా?, గీత కార్మికులాదా?, గౌడ ప్రజా ప్రతినిదులాదా?, గౌడ సంఘాల నాయకులాదా?, గౌడ కులానికి చెందిన మేధావులదా? గౌడ ఉద్యోగులు, అధికారులదా? కల్లు కంపౌండ్ యజమానులదా? గౌడ వ్యాపార వేత్తలాదా? సామాజిక వర్గం పేరు చెప్పి టెండర్లు, వాటాలు, తీసుకుంటున్న వ్యక్తులదా? ఆలోచించినట్లయితే ఒక విషయం తెలుస్తోంది. ఆది ప్రభుత్వ, ప్రయివేట్ అన్ని రంగాలలో ఉన్న గౌడ సామాజిక వర్గనికి చెందిన ప్రతి ఒక్క పౌరులదన్న విషయం మనం అర్థం చేసుకోవాలి, తప్పును నాయకులు ప్రతినిధుల మీదనో, అవతలి వారి మీదనో రుద్దకుండా మనకి, మనందరం బాధ్యతగా తీసుకోవాల్సిన, అవసరం ఉన్నదనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఒక్కరు కూడా ఇది ఏందీ అని ప్రశ్నించరా అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. కాబట్టి మనందరం ఒకసారి ఆలోచన చేయాల్సినటువంటి అవసరం ఉన్నది. ఐక్యపార్యచరణకు ప్రభుత్వాల పైన ఒత్తిడి తెచ్చి సేఫ్టీ పరికరాల తయారీ మరియు పంపిణీ కొరకు ప్రయత్నం చేయాలి.

### నింగి లోకి గాలి మోటార్లు దూసుకుపోతున్న, నేల మీదకి గీత కార్మికులు రాలిపోతూనే ఉండల్నా

మిగతా కుల వృత్తులకి స్కీమ్ పెట్టిన కానీ దాంట్లో గౌడ కులం ఉండకపోవడం బాధాకరం, అయినప్పటికీ ఆ విషయాన్ని పక్కన పెట్టితే.., ఒక వైపు నింగి లోకి గాలిమీటర్లు, రాకెట్లు దూసుకుపోతున్న, గౌడన్నలు చెట్టుపై నుండి పిట్టల్లా రాలిపోతూనే ఉండల్నా? ఇంకా ఎన్ని రోజులు ఇలా గీత కార్మికుల కుటుంబాలు చింద్రమైపోవాలి? ఎవరి లోపం గీత కార్మికులకు శాపంగా మారుతుంది. అనాది నుంచి వస్తున్న ఈ వృత్తికి సంబంధించిన కార్మికుల ప్రాణాలు గాల్లో పోతుంటే



ప్రభుత్వాలకు ఎందుకు పట్టడం లేదు, పౌరుల ప్రాణాలు పోతుంటే ప్రభుత్వ యంత్రాంగానికి కనిపించడం లేదా, పిట్టల్లా రాలిపోతుంటే పట్టింపు లేదా? ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఈ సామాజిక వర్గాలు గుర్తుకొస్తాయా, మిగతా సమయంలో ఎందుకు ఇంత చిన్నచూపు, ఈ సామాజిక వర్గ ప్రజాప్రతినిధులు మేధావులు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అటువంటి అవసరం ఉన్నది. అనవసరమైన ఉచిత పథకాలు ఎన్నో పెట్టి ప్రజాధనాన్ని వృధా చేసే బదులు, ఇలాంటి కార్మికుల రక్షణ కొరకు పరికరాలు ఏర్పాట్లు చేస్తే ఏమవుతుంది, ఎందుకింత అలసట? సినిమా వాళ్లకి, సెలబ్రిటీలకు అవార్డుల పేరిట ప్రజాదనాన్ని వృధా చేసే ప్రభుత్వాలు, అక్కరలేని ఉచిత పథకాలన్నీ రూపొందించి, వారి వారి పార్టీల యొక్క అధికారం కొరకు, ఓట్లను దండుకునే విధంగా అక్కరకరాని పథకాలను పెట్టి, ప్రజల పైన భారం వేయడమే కాకుండా, మళ్ళీ వాటికీ ప్రచారం పేరిట (యాడ్స్) ప్రకటనల కొరకు కోట్ల రూపాయలను వృధా చేస్తున్న, ప్రభుత్వాలు ఒకసారి ఆలోచించాలి. ఇలాంటి కార్మికుల కుటుంబాలు చింద్రమైపోతుంటె వారి రక్షణ కొరకు చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా రక్షణ పరికరాలు తయారు చేపించి, గీత కార్మికులకు పంపిణీ చేయాలి.

### గౌడ కులస్తుల ఐక్యత లేకపోవడం గట్టిగా పోరాటం చేయకపోవడమే శాపమా?

ఐకమత్యంగా లేని పోరాటం వృధా ప్రయాసే అనే విషయాన్ని మనం గ్రహించాలి. బలమైన సామాజిక వర్గం, తెలివైన కులం అని గప్పలు కొట్టడం కాదు, ఐకమత్యంతో కార్యచరణ రూపొందించి మన మిగతా గీత కార్మిక సోదరుల రక్షణ కొరకై ముకుముడి ఉద్యమం చేయాలి. బరిగిసి కొట్లాడాలి, మన తోటి గౌడన్నల ప్రాణాలు కాపాడుకోవాలి. దీనికోసం మనందరం కలిసి ముందడుగు వేద్దాం. ఐకమత్యంగా పోరాడినప్పుడు ప్రభుత్వాలు ఎందుకు వినయో చూద్దాం, అదేవిధంగా ముందుగా మనలో మనం ఐక్యమత్యంగా ఒక ముకుమ్మడి సముదాయంగా ఉంటూ, ఓటు అనే ఆయుధం ద్వారా లక్ష సాధనలో ఉన్నప్పుడు, రాజ్యాధికారం సాధించడం కూడా సులువు అవుతుంది. అందుకే ముందుగా ఐక్యమవుదాం, ఆ తర్వాత రాజ్యధికారం వైపు అడుగులు వేద్దాం.

## కోమ్మాయిగూడెం గ్రామ నివాసి ఎర్ర తిరుమలేష్ గౌడ్ మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కోమ్మాయిగూడెం గ్రామ నివాసి ఎర్ర తిరుమలేష్ గౌడ్ s/o మల్లయ్య వయసు 40 వృత్తిలో భాగంగా కల్లు తీయుటకు తాటి చెట్టు ఎక్కుచుండగా మోకు గొలుసు తెగి తాటి పైనుండి కింద పడడం జరిగింది వెంటనే అక్కడ ఉన్న స్థానిక రైతులు రామన్నపేట ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టరు మరణించినాడని చెప్పడం జరిగినది తిరుమలేష్ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు అధ్యక్షులు ఎర్ర రవీందర్ సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేశం బోయపల్లి రామలింగయ్య బాలగోని మల్లయ్యగుండు లింగయ్య ఎర్ర కాటం గంగపురం వెంకటయ్య వీరమల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు

### తాటి చెట్టు పై నుండి జారిపడిన గౌడన్న మృతి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన చెంగల సురేష్ కులవృత్తులో భాగంగా ఈరోజు సాయంత్రం తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి మృతి



## ప్రభుత్వానికి పట్టింపు లేదా?!

గీత కార్మికులు తాటిచెట్ల పై నుండి పడి పిట్టల్లా రాలిపోతున్న అంశాన్ని ప్రభుత్వ యంత్రాంగం సీరియస్ గా తీసుకుని రక్షణ పరికరాలు అందించాల్సిన అవసరం ఉన్నది. ఏ పార్టీలైనా, ప్రభుత్వాలైనా కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసం కాకుండా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించే విధంగా పరికరాల తయారీకి ప్రత్యేక నిధులు కేటాయించి, కార్మికుల రక్షణకు అవసరమైన పరికరాలను పంపిణీ చేయాలని, తమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. కార్మికులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే చూడకుండా, ప్రాణాలకు సంబంధించిన అంశం కాబట్టి పరిగణలోకి తీసుకోని వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని, ప్రాణాలను కాపాడే రక్షణ పరికరాలను అందించాలని కోరుతున్నాం.

**- సోషల్ వర్కర్ సూదగాని ఉదయ్ కుమార్ గౌడ్**



## తాడిచెట్టు నుండి పడిన కల్లుగీత కార్మికుని పరామర్శించిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య

జనగామ జిల్లా మండలం జనగాం గానుగపాడు గ్రామానికి చెందిన నమిలే నవీన్ S/O స్వామి రోజు వారి వృత్తిలో భాగంగా తేదీ 26/06/2025 గురువారం రోజున ఉదయం 8 గంటల 30 నిమిషాలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాలు జారి కింద పడడం జరిగింది. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోయారు. విషయం తెలవగానే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మండల కార్యదర్శి మార్క ఉపేందర్, టి సి ఎస్ అధ్యక్ష కార్యదర్శులు బాల్నే ఆంజనేయులు బొంగోని శ్రీనివాస్, మార్క గణేష్, బబ్బూరి మహేష్, బబ్బురి సంతోష్., ఆకుల రాములు ఆకుల బిక్షపతి నామాల రాజు, చికిత్స పొందుతున్న నమిలే నవీన్ గారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. లెఫ్ట్ కాలు విరిగిందని వెన్నుపూసకు బలమైన గాయాలు తగిలిన అని డాక్టర్ సూచించారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ నమిలే నవీన్ కు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని. తాడి కార్పొరేషన్ నుండి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం అందించాలని. ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం త్వరగా ఇచ్చి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరుతూ. అలాగే జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. వారితోపాటు , వారి కుటుంబ సభ్యులు నమిలే స్వామి, బుజ్జమ్మ, పవని, తదితరులు పాల్గొన్నారు.





